# Rythu Sadassu & Agricultural Exhibition by RAWEP students

The KL College of Agriculture Y20 final year batch of RAWEP students conducted Rythu Sadassu & Agricultural Exhibition at Nutakki village on 27th December 2023. The programme was graced by the chief guest Dr. A.V.S. Prasad, Pro-VC, KLEF; guest of honour Dr. P. Ratna Prasad, Director, KLCOA, KLEF; Dr. G. Srinivas Reddy, ADA, Mangalgiri mandal, Guntur; Dr. B. Balakrishna, HOD, KLCOA, KLEF; representative farmers and KLCOA students from 10 neighbouring villages. The Nano Urea fertilizer was distributed among the farmers and the programme was concluded by farmer-scientist interaction.












RBK



సూర్య
www.suryaa.com
29 Dec 2023 - Page 2

# నూతక్కిలో కెఎల్‌యు రైతు అవగాహనా సదస్సు

మంగళగిరి మేజర్ న్యూస్: ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవరచుకుని రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ వ్యవసాయ విభాగ డైరెక్టర్ డాక్టర్ పి.రత్నప్రసాద్ అన్నారు. బుదవారం సాయంత్రం మంగళగిరి మండలంలోని నూతక్కి లో రూరల్ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో బాగంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సులో పాల్గొని ఆయన ప్రసంగించారు. 80 శాతం వ్యవసాయం పైనే ఆధారపడిన భారతధేశంలో రైతులు నష్టాలను చవిచూడవలసి రావడం దురదృష్టకరమన్నారు. నష్టాలను దాటుకుని రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు వ్యవసాయ పనుల పైన అవగాహన కలిగించుకోవడం అవసరమన్నారు. వ్యవసాయ విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ



మాట్లాడుతూ వ్యవసాయాన్ని వ్యాపార రూపంగా రైతులు తమకు తాము ఒక ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా తమ కళాశాల విద్యార్థులు రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మార్కెటింగ్ పైన అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. చిరుదాన్యాలను ఉపయోగించి తయారు చేసిన వివిద రకాల తినుబండారాల తయారి మరి యు వాటిని విక్రయం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సదస్సు ప్రాంగణంలో వివిద రకాల స్టాళ్లను ఏర్పాటు చేసి నూతక్కిలోని రైతులకు రసాయనిక మందుల వాడకంపైన కూడా అవగాహన కల్పించినట్లు ఆయ న తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి అసిస్టెంట్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి, వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారది వర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

# కేఎల్‌యూ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



**రసాయనిక మందులపై అవగాహన కల్పిస్తున్న కేఎల్‌యూ వ్యవసాయ విభాగం విద్యార్థులు**

**తాడేపల్లిరూరల్:** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ వడ్డేశ్వరం పరిధిలోని కేఎల్ విశ్వవిద్యాలయం వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో గురువారం నూతక్కిలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వ్యవసాయ విభాగం డైరెక్టర్ డాక్టర్ పి.రత్నప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని అన్నారు. వ్యవసాయ విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయాన్ని వ్యాపార రూపంగా రైతులు తమకు తాము ఒక ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా తమ కళాశాల విద్యార్థులు రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మార్కెటింగ్‌పై అవగాహన కల్పించారని కోరారు. ఈ సందర్భంగా సదస్సు ప్రాంగణంలో వివిధ రకాల స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులకు రసాయనిక మందుల వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మంగళగిరి అసిస్టెంట్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఆక్టర్ జి. శ్రీనివాసరెడ్డి, వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎస్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు పాల్గొన్నారు.